# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 70 | పేజీలు: 4 | వెల: రూ.4/- | శనివారం 1 నవంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## హాస్పిటల్ సమీపంలో వైన్ షాపు ఏర్పాటు చేయవద్దు

**రాజేంద్రనగర్, అక్టోబర్ 31(నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఆరంగర్ చౌరస్తా సమీపంలో హాస్పిటల్ దగ్గర వైన్ షాప్ ఏర్పాటు చేయవద్దని శంషాబాద్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కు రామయ్య హాస్పిటల్స్ నిర్వాహకులు డాక్టర్ అమరేందర్ ఫిర్యాదు చేశారు. ఎక్సైజ్ శాఖ నిబంధన ప్రకారం హాస్పిటల్ ముందు వైన్ షాప్ ఏర్పాటు చేయటానికి సన్నాహాలు చేస్తున్నారని దీంతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ అమరేందర్ ఫిర్యాదు చేశారు. ఎక్సైజ్ అధికారులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఈ వైన్ షాపు కు అనుమతి ఇస్తే ఆందోళన చేపడుతామని డాక్టర్ అమరేందర్ హెచ్చరించారు.

# తెలంగాణలో ఇద్దరికీ క్యాబినెట్ హోదా

### సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావును నియమిస్తూ ఉత్తర్వులు



హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే ఉదయం) సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. సీనియర్ నేత, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఆరు గ్యారంటీల అమలు బాధ్యతలు అప్పగించింది. కేబినెట్ విస్తరణలో చోటు దక్కకపోవడంతో నిరాశ చెందిన సుదర్శన్ రెడ్డికి ఇప్పుడు కీలకమైన బాధ్యత లభించడం, పార్టీ అంతర్గత రాజకీయాల్లో సమతుల్యత సాధించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రి పదవి ఆశించిన మరో సీనియర్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. మొత్తానికి, బుజ్జగింపు చర్యలు సఫలీకృతమైనట్లు కాంగ్రెస్ భావిస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాల అమలు సలహాదారుడిగా నియమిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. సుదర్శన్ రెడ్డి కేబినెట్ సమావేశాలకు కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన క్వార్టర్ కేటాయించాలని కూడా ఆదేశాలు జారీ అయ్యాయి. అదే విధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు పౌరసర ఫరాల కార్పొరేషన్ చైర్మన్ పదవిని ప్రభుత్వం అప్పగించింది. ఆయనకు కూడా కేబినెట్ హోదా కల్పిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.



# ఇందిర, పటేల్లకు సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే ఉదయం) మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి, మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి,మంత్రులు ఘనంగా నివాళి అర్పించారు. హన్మకొండ జిల్లా కలెక్టరేట్ లో ఆ మహనీయుల చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బీజెపి, బీఆర్ఎస్‌లది
# ఫెవికాల్ బంధం

### సానుభూతి ఓట్లు పొందే హక్కు బీఆర్ఎస్‌కు లేదు

**పీజేఆర్ చనిపోయినప్పుడు వారి కుటుంబానికి వ్యతిరేకంగా అభ్యర్థిని నిలబెట్టిన కేసీఆర్**

**నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే అజారుద్దీన్ కూడా మీ వెంట ఉంటాడు**

**ఇద్దరు కేంద్రం మంత్రులు ఉన్నా రాష్ట్రానికి బుడ్డ పైస తేనోళ్లు.. ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తారు**

**పదేళ్లుగా బిఆర్ఎస్, బిజెపి ఏం చేశాయో నిలదీయండి**

**జూబ్లీహిల్స్ ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే ఉదయం)**

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెహమత్ నగర్‌లోని పీజేఆర్ విగ్రహం వద్ద నుంచి సీఎం రోడ్ షోలో పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. రాజకీయల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉంటాయి. అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలి. అలా చేయకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందన్నారు.కాబట్టి సెంటిమెంట్‌కు తావులేదని, జూబ్లీహిల్స్ అభివృద్ధిని కాంక్షించే వ్యక్తిని గెలిపించాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే ఇద్దరు మంత్రులుగా నవీన్‌కు తోడుగా అజారుద్దీన్ కూడా మీ వెంట నడుస్తారని అన్నారు. మీకు ఏ సమస్య ఉన్నా చెప్పడానికి, పరిష్కరించడానికి వీరు పనిచేస్తారని అన్నారు. జూబ్లీహిల్ అభివృద్ధిని గత పదేళ్లుగా ఎందుకు పట్టించుకోలేదో బిఆర్ఎస్ చెప్పాలన్నారు. ప్రపంచమంతా జూబ్లీహిల్స గురించి తెలుసు. కానీ ఇక్కడ సమస్యలపై గతంలో మంత్రిగా ఉన్న కెటిఆర్ ఎందుకు పట్టించుకోలేదో

..మిగతా 2లో



## సమన్వయ లోపంతోనే
# వరంగల్‌కు విపత్తు

**కబ్జాల కారణంగానే నీట మునిగిన వరంగల్**

**క్షేత్ర స్థాయిలో తిరగాలని కలెక్టర్లకు వార్నింగ్**

**సమన్వయ లోపంతోనే వరంగల్‌కు విపత్తు**

**మొంథా తుఫాన్‌తో 12జిల్లాల్లో ప్రభావం**

**పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు**

**వరంగల్ వరద ప్రాంతాల్లో సిఎం ఏరియల్ సర్వే**

**కలెక్టరేట్‌లో అధికారులతో రేవంత్ సమీక్ష**

**హనుమకొండ అక్టోబర్ 31 (నమస్తే ఉదయం)**

'మొంథా' తుపాను ప్రభావంతో తెలంగాణలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్టర్లకు పంపాలన్నారు. అన్ని నివేదికలు సమీకరించి నిర్ణీత విధానంలో కేంద్రానికి నివేదించాల్సి

..మిగతా 2లో

# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణస్వీకారం

**ఏ శాఖ ఇచ్చినా సంతోషమే**

**మంత్రి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు**

**తనపై ఆరోపణలు ఏవీ రుజువు కాలేదు**

**కిషన్ రెడ్డికి నా గురించి సరిగా తెలియదు**

**మీడియాతో మంత్రి అజారుద్దీన్**

**హైదరాబాద్, అక్టోబర్ 31 (నమస్తే ఉదయం)**



మంత్రిగా తనకు అవకాశం దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని అజారుద్దీన్ అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అధిష్ఠానానికి, సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం మీడియాతో అజారుద్దీన్ మాట్లాడారు. భాజపా, భారత రాష్ట్ర సమితి నేతలు తనపై చేస్తున్న విమర్శలపై స్పందించారు. నాపై వచ్చినవన్నీ ఆరోపణలు మాత్రమే. భాజపా, భారత రాష్ట్ర సమితి నేతల విమర్శలు సరైనవి కావు. నా గురించి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి పూర్తిస్థాయి అవగాహన లేదు. నాపై ఉన్న ఒక్క కేసులోనూ నేరం రుజువు కాలేదు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది. మంత్రిగా నాకు అవకాశం కల్పించారు.. నాకు ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదని అజారుద్దీన్ అన్నారు.తెలంగాణ మంత్రిగా కాంగ్రెస్ నేత అజారుద్దీన్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ మేరకు అజారుద్దీన్‌తో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు హాజరయ్యారు. మంత్రివర్గంలో అజారుద్దీన్ చేరికతో తెలంగాణ కేబినెట్ మంత్రుల సంఖ్య 16కి చేరింది. అయినా తెలంగాణ కేబినెట్‌లో ఇంకా 2 బెర్తులు ఖాళీగా ఉన్న విషయం తెలిసిందే.. ఈ సందర్భంగా నూతన మంత్రి అజారుద్దీన్‌కి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపి మంత్రివర్గంలోకి ఆహ్వానం పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు. తనకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదన్నారు. తన మంత్రి పదవికి, జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముడి పెట్టొద్దని పేర్కొన్నారు. రెండింటినీ వేర్వురుగా చూడాలని కోరారు. తానేంటో ప్రజలందరికీ తెలుసని ధీమా వ్యక్తం చేశారు. తనకు ఏ శాఖ ఇచ్చినా న్యాయం చేస్తానని అజారుద్దీన్ స్పష్టం చేశారు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే.. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరపున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి చెందిన అజారుద్దీన్‌కు రాష్ట్ర ప్రభుత్వం కేబినెట్‌లో స్థానం కల్పించింది.

## వరదలతో నష్టపోయిన
# రైతులను ఆదుకోవాలి

### ఎకరాకు 50 వేల పరిహారం ఇవ్వాలి

### కల్వల మత్తడిని పరిశీలించిన కవిత



**కరీంనగర్, అక్టోబర్ 31 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో భారీ వర్షాలకు పంటనష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ. 10 వేలు కాకుండా.. ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో కొట్టుకుపోయిన కల్వల మత్తడిని శుక్రవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. కల్వల మత్తడి కొట్టుకుపోయి 3 ఏళ్ళు అవుతోందని.. దీని రిపేర్ కోసం గత ప్రభుత్వమే రూ. 70 కోట్లు విడుదల చేస్తూ జీవో ఇచ్చిందని, కానీ తర్వాత ప్రభుత్వం మారటంతో పనులు జరగటం లేదన్నారు. ఈ మత్తడిని రిపేర్ చేయించాలని హుజూరాబాద్, మానకొండూరు నియోజకవర్గ ఇద్దరు ఎమ్మెల్యేలను కోరుతున్నట్లు తెలిపారు. 6 వేల ఎకరాలకు సాగునీరు ఇచ్చే ఈ ప్రాజెక్ట్‌పై

..మిగతా 2లో

# బీజెపి, బీఆర్ఎస్‌లది ఫెవికాల్ బంధం

**మొదటి పేజీ తరువాయి...**

అడగాలన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు బిజెపి నుంచి ఉనవా బుడ్డ పైస కూడా తీసుకుని రాలేదన్నారు. వారు ఓట్లకోసం వస్తే కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. సెంటిమెంట్ పేరుతో ఆశీర్వదించాలని భారత రాష్ట్రసమితి ముందుకొచ్చింది. పీజేఆర్ అకాల మరణం చెందితే ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేశారు. ఆనాడు పీజేఆర్ గౌరవార్థం రాజకీయ వైరుధ్యాన్ని చంద్రబాబు పక్కన పెట్టారు. ఆనాడు ఎన్నిక ఏకగ్రీవం చేయడానికి చంద్రబాబు సహకరించారు. కానీ, పీజేఆర్ కుటుంబంపై పోటీకి భారత రాష్ట్రసమితి అభ్యర్థిని నిలబెట్టింది. దుష్ట సంప్రదాయాన్ని తీసుకొచ్చింది భారత రాష్ట్రసమితి నేతలు కాదా అని రేవంత్ మండిపడ్డారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సచ్చిపోయి బీజేపీని గెలిపించిందని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ నేతలు బీజేపీకి ఓటేసి తెలంగాణలో 8 మంది ఎంపీలను గెలిపించారని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒక్కటేననిఆ రెండు పార్టీలది ఫెవికాల్ బంధమన్నారు. బీఆర్ఎస్‌తో కలిసి జూబ్లీహిల్స్ అభివృద్ధికి బీజేపీ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుంటున్నది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డేనని ఆరోపించారు. తెలంగాణ నుంచి కేంద్ర మంత్రులుగా ఉన్న బండి సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణకు ఒక్క పైసా అయినా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. తెలంగాణ, జూబ్లీహిల్స్‌కు ఏం చేశారని బీజేపీ నేతలు ఇక్కడికి వచ్చి ఓట్లు అడుగుతారని నిలదీశారు. వెంగళరావు నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా సీఎం రేవంత్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామనే నమ్మకం ఉందన్నారు. రాజకీయాల్లో ఒడిదొడుకులు, ఎత్తుపల్లాలు ఉ ంటాయని అవకాశం అందరికీ అన్నిసార్లు రాకపోవచ్చన్నారు. అవకాశం వస్తే మన కోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోవాలని మనకోసం కష్టపడే వ్యక్తిని నెగ్గించుకోకపోతే చారిత్రక తప్పిదమే అవుతుందని అన్నారు. పీజేఆర్ కుటుంబపైనే అభ్యర్థిని నిలబెట్టిన బీఆర్ఎస్ కు ఇప్పుడు సానుభూతి ఓట్లు అడిగే హక్కు ఉందా అని రేవంత్ ప్రశ్నించారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కూడా బీఆర్ఎస్ సానుభూతి ముసుగులో గెలవాలని చూసిందని, కానీ శ్రీగణెలిష్ తోనే కంటోన్మెంట్ అభివృద్ధి సాధ్యమని ప్రజలు అతడికి పట్టం కట్టారని అన్నారు. నాకు కుడి భుజంగా నవీన్ గెలుపును ఇవ్వండి,అభివృద్ధి నేను చూపిస్తానన్నారు. రాబోయే 40 ఏళ్లు మీకు నవీన్ అండగా ఉంటాడని అతడిని భారీ మెజారిటీతో గెలిపియ్యండని విజ్ఞప్తి చేశారు. ఓట్ల కోసం బీఆర్ఎస్ నేతలు వస్తే కర్రుకాల్చి వాత పెట్టండని అన్నారు. సిఎం వెంట మంత్రి అజారుద్దీన్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**

వందలాది రైతు కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా తీసుకోవాలన్నారు. గతంలో ఇచ్చిన రూ. 70 కోట్ల జీవో ను పాస్ చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాలకు సంబంధం లేకుండా రైతుల బాగు కోసం మత్తడి పనులను తొందరగా పూర్తి చేయాలన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదు అనే మాటను నిజం చేయాలంటే రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. గతంలో కట్ట తెగినప్పుడు అప్పటి ప్రజాప్రతినిధులు స్పందించి తొందరగా దీన్ని పూర్తి చేశారని.. అదే స్ఫూర్తితో ఇప్పుడు కూడా మత్తడిని పునరుద్ధరించాలని కోరారు. మొంథా తుపాను కారణంగా తెలంగాణ మొత్తం రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్, ఖమ్మం రైతులకు మాత్రమే ఎకరాకు రూ. 10 వేలు ఇస్తామన్నట్లుగా విన్నామని చెప్పారు. శంకరపట్నంలో కూడా వరి రైతులు నష్టపోయారని.. వారికి కూడా పరిహారం ఇవ్వాలన్నారు. ఎకరాకు రూ. 10 వేలు కాకుండా ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు చేతికొచ్చిన పంటను రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.. ఇప్పుడు పంట కోసిన కూడా 25 శాతం వచ్చే పరిస్థితి లేదన్నారు. అందుకే ప్రభుత్వం రైతుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ చొరవ చూపి అధికారులను ఫీల్డ్ కు పంపించి పంట నష్టం లెక్కలు తీయాలన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా కేంద్రం తరపున రైతులకు పంట నష్టం పరిహారం ఇప్పించాలని కోరారు. కల్వల మత్తడి రిపేర్ కోసం ముఖ్యమంత్రితో ఎంపీ మాట్లాడాలన్నారు. అటు ఈ ప్రాజెక్ట్ మీదనే దాదాపు 180 ముదిరాజ్ కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని.. వారికి ఇదే జీవనాధారమని చెప్పారు. వెంటనే మత్తడి బాగు చేయించి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

### కులాలలో హెచ్చుతగ్గులు కొలిచే వారికి కనువిప్పు

## ఎవరిది ఎక్కువ కులం పాట

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 (నమస్తే ఉదయం): జనగామ కు చెందిన దివంగత అభ్యుదయ రచయిత జి.వై.గిరి పాటలు సమాజంలోని అన్ని వ్యవస్థలపై సంధించిన బాణాలు అని వారి పాటలు విన్న వారికి ఇట్టే అవగతం అవుతుందని జనగామ అభినందన కల్చరల్ సొసైటీ వ్యవస్థాపకులు అయిలా సోమనర్సింహచారి అన్నారు. జనగామలో ఎవరిది ఎక్కువ కులం ఎవరిది తక్కువ కులం పాటపై శనివారం పై విశ్లేషణ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి, కుల వ్యవస్థ మొదలుకొని పరిసరాల పరిశుభ్రత వరకూ వారు స్పృశించని కోణం లేదు. కుల వ్యవస్థ పై వారు రాసిన పాట సినిమాలోనూ ప్రదర్శితమైంది. "ఆశాజ్యోతి" సినిమాలో ఎవరిది ఎక్కువ కులము ఎవరిది తక్కువ కులము.. అని వీరు రాసిన పాటను చూడవచ్చు. మనుషులంతా సమానమే అని చెప్పే ఈ పాటలో సాంప్రదాయాల పేరుతో కులాలలో హెచ్చుతగ్గులు కొలిచే వారికి కనువిప్పు కలిగించే రీతిలో.. పురాణాలను చరిత్రను ఉటంకించారు. పెళ్లిలో సంప్రదాయంగా వస్తున్న "అరుంధతి" నక్షత్ర దర్శనంలో అరుంధతి "మాల" కన్య కాదా.. వశిష్ట మహాముని ఆమెను వెళ్ళాడి,ఆమెను నక్షత్రాల్లో మిళితం చేసి పెళ్లి తంతులో ప్రత్యేక స్థానం కల్పించలేదా.. అగ్రకులాల వారి వివాహాల్లో సైతం ఈ సాంప్రదాయం పాటిస్తారు కదా.. మరి కులాల్లో హెచ్చుతగ్గులు ఎక్కడివి అని ప్రశ్నిస్తాడు.భారతదేశానికి మూలపురుషుడు భరతుడు, ఆయన తల్లి "బెస్త" ఆమెను వరించినది క్షత్రియ రాజు శంతనుడు, మరి భారతీయులమని గర్వంగా చెప్పుకునే మనం కులం విషయంలో సంకుచితం ఎందుకు అని గర్జిస్తాడు.క్షత్రియుడు అయిన అర్జునుడు యాదవ యువతి సుభద్రను వివాహం ఆడలేదా.. చరిత్రను సృష్టించిన చంద్రగుప్తుడు "దాసి"కి పుట్టినాడు కదా..పలనాటి బ్రహ్మనాయుడు కులాలు లేవని సహపంక్తి భోజనాలు పెట్టేవాడు. ఖులీ ఖుతుబ్షా "భాగమతి"ని పెళ్ళాడి భాగ్యనగరాన్ని స్థాపించాడు కదా.. మనం నిత్యం కొలిచే తిరుపతి వెంకన్న "బీబీనాంచారి"ని మనువాడలేదా.. బ్రాహ్మణ స్త్రీ ఇందిరాగాంధీ "పార్శీయుడి"ని పెళ్లి చేసుకుని ఆదర్శ మహిళగా రాజ్యాన్ని పాలించలేదా.. మనుషులంతా ఒకటేనని, ఒకే కులమని మహాకవి గురజాడ ఎన్నో పద్యాలు,పాటలు రాయగా మనం పాడుకోవడం లేదా.. గురు శిష్య బంధానికి, మానవ సంబంధాలకు కులాలు అడ్డుగోడలు కావు అని "కాలజ్ఞాని" పోతులూరి వీరబ్రహ్మం కక్కయ్యను,సిద్ధప్పను శిష్యులుగా స్వీకరించలేదా.. మనం నిత్యం ఈ పురాణ పురుషులను,దేవుళ్లను ఆరాధిస్తాము కొలుస్తాము, మరి వారు ఆచరించిన సమానత్వాన్ని ఎందుకు పాటించము అని సంకుచిత సమాజాన్ని ఈ పాట ద్వారా ప్రశ్నిస్తారని అయిలా సోమనర్సింహచారి అన్నారు.



జి.వై.గిరి



అయిలా సోమనర్సింహచారి

# కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలను ఖండించండి

### సామినేని రామారావు మరణం సిపిఎం కు తీరని లోటు

### మోకు కనుకరెడ్డి సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(నమస్తే ఉదయం): సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం రోజున ఇర్రి అహల్య అధ్యక్షతన జరిగింది. ఈసమావేశం సందర్భంగా సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో శుక్రవారం ఉదయం కాంగ్రెస్ పార్టీ గుండాలు, సిపిఎం పార్టీ మాజీ ఉమ్మడి రాష్ట్ర కమిటీ సభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన సామినేని రామారావును సభ్య సమాజం తలదించుకునే విధంగా కాంగ్రెస్ గుండాలు హత్య చేయడాన్ని సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తూ అయన మరణానికి జిల్లా కమిటీ సంతాపం తెలియజేస్తుందని తెలిపారు. కనకారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిపిఎం ను రాజకీయంగా ఎదుర్కోలేక హత్య రాజకీయాలకు పాల్పడం వారి దివాలా కోరు తనానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న బట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో గుండాలు రాజ్యమేలడం ప్రజాస్వామ్యానికి ప్రమాదం అన్నారు. పాతర్లపాడు గ్రామానికి రామారావు చేసిన సేవలను చేసిన అభివృద్ధిని చూసి ఓరువ లేని కాంగ్రెస్ గుండాలు, రానున్న స్థానిక ఎన్నికల్లో రామారావు ఇక్కడ ఉంటే స్థానిక సర్పంచ్ ఎంపీటీసీ గెలవమని దుర్మార్గమైన ఆలోచనతో హత్య చేయడం జరిగిందన్నారు. నాయకులను హత్య చేసినంత మాత్రాన ఎర్రజెండా ఉద్యమం పోరాటాలు ఆగవు ముందుకే పోతాయి తప్ప వెనుకడుగు వేయదనిఅన్నారు. హత్య చేసిన దుండగులను పోలీసులు వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు.సామినేని రామారావు జనగామ ప్రాంత%శీ% లో జరిగిన రైతాంగ ఉద్యమాలలో వారి పాత్ర కీలకంగా ఉందన్నారు. జనగామ ప్రాంతంలో సాగు తాగునీరు ప్రాజెక్టులు మార్కెట్ సమస్యలు విద్యుత్ సమస్యలు కరువు ఎరువులు విత్తనాలు బ్యాంకు రుణాల కోసం జరిగిన ఉ ద్యమాల్లో రామారావు ప్రత్యక్షంగా పాల్గొన్నారు.వారి మరణం పార్టీకి రైతాంగ ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు రామారావు ఆశయాలను ముందుకు తీసుకుపోతామనన్నారు. ఈకార్యక్రమంలో రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, బూడిద గోపి, జోగు ప్రకాష్ సుంచు విజేందర్, రామావత్ మీర్య నాయక్, కళ్యాణం లింగం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



పదవి విరమణ చేసిన అధికారులతో సీపీ అవినాష్ మోహంతి

## సైబరాబాద్‌లో ఘనంగా పదవి విరమణ కార్యక్రమం

శేరిలింగంపల్లి: అక్టోబర్ 31, (నమస్తే ఉదయం ) సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసు అధికారుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా ఘనంగా నిర్వహించారు. పదవి విరమణ చేసిన అధికారుల సేవలను సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మోహంతి కొనియాడారు. శాంతి భద్రత పరిరక్షణకు మీరు చేసిన సేవలను మరువలేనివని అభినందించారు. ఈ సందర్భంగా పదవి విరమణ చేసిన అధికారులు సేవలను సీపీ ప్రశంసించారు. పదవీ విరమణ చేసిన నాలుగురు అధికారులకు పెన్షన్ పత్రాలను అందజేశారు. పదవీ విరమణ చేసిన అధికారులు ప్రశాంతమైన సంతృప్తికరమై జీవితాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ ముత్యం రెడ్డి, సిఆర్ఏ హెడ్ క్వాటర్స్ డీసీపీ సంజీవ్, అడ్మిన్ ఏడీసీపీ రెహమాన్, సీఆర్ఏ హెడ్ క్వాటర్స్ ఏడీసీపీ షమీర్, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, ఎంటిఓలు ప్రశాంత్ బాబు, వీరలింగం ఎస్ఐ కో-ఆపరేటివ్ సొసైటీ ఇంచార్జ్ జి. మల్లేశం తోపాటు అధికారులు పదవి విరమణ చేసిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ సర్కిల్‌లో ఇందిరమ్మ వర్ధంతి

బుద్వేల్, అక్టోబరు 31 (నమస్తే ఉదయం): భారత ప్రధానిగా ఇందిరా గాంధీ అన్ని వర్గాలకు మేలు చేసే విదంగా పనిచేశారని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి ఎ. సదాలక్ష్మీ అన్నారు. మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ సాయి బాబానగర్ కాలనీ చౌరస్తాలో గల ఇందిరమ్మ విగ్రహానికి ఆమె స్థానిక మహిళలతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందిరమ్మ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. నేడు తెలంగాణ లో ఇందిరమ్మ పాలన కొనసాగుతున్నదన్నారు. కార్యక్రమంలో ప్రమీల, చంద్రమ్మ, సు నీత, జయమ్మ, అమృత తదితరులు పాల్గొన్నారు.



కాటేధాన్ సాయిబాబా నగర్ చౌరస్తాలో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట ప్రధాన కార్యదర్శి ఎ సదాలక్ష్మి

**ఇందిరమ్మ పాలనలో ఆమె వర్ధంతి ని మరిచిన నాయకులు :**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఇందిరమ్మ పాలన నడుస్తుందని ఆ పార్టీ నాయకులు పదే పదే చెబుతుంటారు. అయితే రాజేంద్రనగర్ సర్కిల్ లో కాంగ్రెస్ పార్టీకి బలమైన క్యాడర్ ఉన్నప్పటికి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సదాలక్ష్మీ మినహా ఎవరు ఆమె వర్ధం తిని చేయలేదు. కాటేదాన్ లో టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి సానెం శ్రీనివాస్ గౌడ్ నివాసం ఉంటారు. మైలార్దేవుపల్లి, రాజేంద్రనగర్, అత్తాపూర్ డివిజన్ల కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్ ధనుంజయ, బొక్క ప్రభాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి లు ఉన్నారు. వారే కాకుండ అతిరథ మహారధులు రాజేంద్రనగర్‌లో ఉన్నారు. వారెవరు కూడా ఇందిరమ్మ వర్ధంతి ని జరపలేకపోవడం భాదాకరం.



## నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

బుద్వేల్, అక్టోబరు 31 (నమస్తే ఉదయం) : నవంబరు 1వ తేదీన 11 కేవీ దుర్గానగర్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కాటేదాన్ విద్యుత్ ఏఈ ఓ ప్రకటనలో తెలిపారు. దాని ప్రకారం దుర్గానగర్, దుర్గాహిల్స్, టీఎన్జీవోస్ కాలనీ, అయ్యప్ప స్వామి టెంపుల్, మైలారదేవుపల్లి కల్లు కాంపౌండ్, శాంతినగర్, గణేశ్నగర్, స్వప్న టాకీస్ ప్రాంతాలలో కరెంటు సరఫరా ఉండదన్నారు.

**సులేమాన్ నగర్ ఫీడర్ పరిధిలో...**

సులేమాన్ నగర్ ఫీడర్ పరిధిలో మద్యాహ్నం 12 గంటల నుంచి మూడు గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని శివరాంపల్లి సెక్షన్ విద్యుత్ అధికారులు తెలిపారు. మహమూద్నగర్ ప్రాంతంలో మద్యాహ్నం 2 గంటల నుంచి ఐదు గంటల వరకు కరెంటు ఉం డదన్నారు. దీంతో డైమండ్ సిటీ, సులేమాన్ నగర్, సులేమాన్ బాబా దర్గా, మహమూద్ బాజా దర్గా ప్రాంతాలలో కరెంటు ఉండదన్నారు.

**పద్మశాలిపురం ఫీడర్ పరిధిలో...**

పద్మశాలిపురం విద్యుత్ పీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నం ఒంటి గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఉ ంటుందన్నారు. దీని ప్రకారం మదుబనాకాలనీ, పద్మశాలిపురం, ఆప్కో కాలనీ, గాయత్రీ స్కూల్, వివేకానంద విగ్రహం పరిసరాలలో కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఈ అసౌకర్యానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## సమన్వయ లోపంతోనే వరంగల్‌కు విపత్తు

**మొదటి పేజీ తరువాయి...**

ఉంటుందన్నారు. రాష్ట్రంలో వరదలపై సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు. తుపాను నష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకోవాల్సి ఉందని, ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ప్రకృతి విపత్తుల సమయంలో ప్రజలకు అందించాల్సిన ఆర్థిక సాయంపై గతంలో ఇచ్చిన జీవో ప్రకారం.. తాజా వరదల్లో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్లు మునిగిన వారికి రూ.15వేల చొప్పున నష్టపరిహారం చెల్లించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. గుడిసెలు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

# భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలవాలి

## జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్





గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 ( నమస్తే ఉదయం) దేశ సమగ్రతను కాపాడేందుకు అవిశ్రాంత కృషిచేసి ఉక్కుమనిషిగా పేరుగాంచిన దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ను ప్రతి ఒక్కరూ స్పూర్తిగా తీసుకొని దేశ సమగ్రతను కాపాడుతూ, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలవాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ పిలుపునిచ్చారు. దేశ తొలి ఉప ప్రధానిగా, కేంద్ర హెూం శాఖ మంత్రిగా పనిచేసిన భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా గద్వాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయం నుంచి రైల్వే ఫ్లైఓవర్, అంబేద్కర్ చౌరస్తా, కృష్ణవేణి చౌరస్తా మీదుగా పాత బస్టాండ్ వరకు జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ఎస్పీ శ్రీనివాసరావు తో పాటు ఇతర అతిథులు, పెద్ద ఎత్తున విద్యార్థులు 2కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాత బస్టాండ్ వేదిక వద్ద కలెక్టర్ మాట్లాడుతూ, దేశ సార్వభౌమత్వాన్ని, ఐక్యతను కాపాడేందుకు రన్ ఫర్ యూనిటీ దోహదపడుతుందన్నారు. మన దేశంలో భిన్న మతాలు, జాతులు, వివిధ భాషలు మాట్లాడే ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు పలు రకాలుగా ఉన్నప్పటికీ వారి ఆచార, వ్యవహారాలను ప్రతి ఒక్కరూ గౌరవిస్తూనే అన్ని వర్గాల ప్రజలు ఐక్యమత్యంగా జీవిస్తున్నామన్నారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంలో దేశవ్యాప్తంగా ఉన్న సంస్థానాలు భారత యూనియన్ లో కలిసేందుకు సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారన్నారు. ఎంతోమంది స్వాతంత్ర్య సమరయోధుల ప్రాణత్యాగాలతో పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్య భారతదేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. విద్యార్థులు మన దేశ గొప్పతనాన్ని తెలుసుకొని తమ భావి జీవితాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకొని, దేశ సమగ్రతను కాపాడేందుకు సామాజిక స్పృహను అలవర్చుకోవాలన్నారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చేనాటికి వివిధ రాష్ట్రాలు, సంస్థానాలుగా విడిపోయి ఉండేవని, మన దేశాన్ని ఒక్కటిగా చేయాలనే దృఢ సంకల్పంతో సర్దార్ వల్లభాయ్ పటేల్ సంస్థానాదీసులను ఒప్పించి అన్ని సంస్థానాలను భారత యూనియన్ లో కలిసేలా చేశారన్నారు. ఆ మహనీయుని కృషి ఫలితంగానే నేడు మన దేశాన్ని ఒకే చిత్రపటంలో చూస్తున్నామని తెలిపారు. జాతీయ ఐక్యత దినోత్సవ స్ఫూర్తితో ప్రతి విద్యార్థి దేశ ప్రగతికి కృషి చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ...మనిషి జీవితంలో ఎదగాలంటే దృఢ సంకల్పాన్ని అలవర్చుకోవాలని సర్దార్ వల్లభాయ్ పటేల్ నిరూపించారని పేర్కొన్నారు. దేశంలోని 560 సంస్థానాలను భారత యూనియన్లో విలీనం చేసేందుకు ఆయన తీసుకున్న చర్యల వల్లనే నేడు మన దేశం శాంతి, సౌభ్రాతృత్వాలతో విరాజిల్లుతోందన్నారు. ఆయన చేసిన సేవలు, ఉక్కు సంకల్పానికి గుర్తుగా 150 వ జయంతిని పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. యువత, విద్యార్థులు కూడా పటేల్ ను స్పూర్తిగా తీసుకొని వారి జీవితంలో ఏదైనా సాధించాలంటే పటేల్ లాంటి సంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు. అనంతరం ముఖ్య అతిథులు, కార్యక్రమానికి విచ్చేసిన వారందరితో పాటు విద్యార్థులచే ఐక్యత, డ్రగ్స్ నివారణ పై వేరువేరుగా ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, అదనపు ఎస్పీ శంకర్, డీఎస్పీ మొగిలయ్య, పలువురు ప్రజాప్రతినిధులు, సిఐలు, ఎస్సైలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ హాస్టల్‌లో 50 మంది విద్యార్థులకు అస్వస్థత

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 (నమస్తే ఉదయం)ఎర్రవల్లి మండలం ధర్మవరం గ్రామంలో ఉన్న బిసి బాలుర ప్రభుత్వ హాస్టల్ లో ఫుడ్ పాయిజన్‌తో 50 మందికి పైగా విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. కడుపునొప్పి.. వాంతులతో విలవిలలాడిపోయ్యారు. శుక్రవారం రాత్రి భోజనం చేసిన తర్వాత విద్యార్థులకు కడుపునొప్పితో పాటు వాంతులు అయ్యాయి. హుటాహుటిన విద్యార్థులను గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. కలుషిత ఆహార ఘటన తెలుసుకున్న జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ వెంటనే స్పందించారు. విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.తమ పిల్లల ఆక్రందనలు చూసిన తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. పేద విద్యార్థులంటే అంత చులకనా అంటూ అధికారులపై విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడ్డారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు



కొత్తకోట, అక్టోబర్ 31 ( నమస్తే ఉదయం) కొత్తకోట పట్టణ కేంద్రంలో గల ఏటీఆర్ కన్వెన్షన్ లో జరిగిన జే గీతా రాణి నాగరాజు చారి కుమార్తె తే జస్వినీ వివాహం గాడి అరుణా దేవి లక్ష్మీనారాయణ చారి దంపతులకు మారుడు డాక్టర్ మౌనిక్ తో జరిగింది. ఈ వివాహ వేడుకలో ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రావుల రవీంద్ర నాథ్ రెడ్డి , సీనియర్ నాయకులు మూలమళ్ళ భీమ్ రెడ్డి , కే సురేష్ ,ఎన్ తిరుపతి రెడ్డి, పి శ్రీనివాస్ రెడ్డి జి శివశంకర్ రెడ్డి ,చిన్న వెంకట్ రెడ్డి ,పి కృపాకర్ రెడ్డి ,కృష్ణా స్వామి లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. బీపీఆర్ గార్డెన్ లో జరిగినబి భాగ్య లక్ష్మీ కృష్ణయ్య గౌడ్ మాజీ మార్కెట్ డైరెక్టర్ ల కూతురు పూజ (శ్రావణి) వరుడు వినయ్ గౌడ్ ( కోట్రా మంజుల దామోదర్ గౌడ్) కుమారుని వివాహం జరిగింది. ఈ వివాహ వేడుకల్లో సీనియర్ నాయకులు మూల మళ్ళ భీమ్ రెడ్డి పాల్గొని వధూ వరులను ఆశీర్వదించారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి

## నూతన వధూవరులను ఆశీర్వదించిన వేముల శ్రీనివాస్ రెడ్డి

కొత్తకోట, అక్టోబర్ 31 ( నమస్తే ఉదయం) కొత్తకోట మండల కేంద్రంలో శుక్రవారం శంకర్ పుత్రిక శ్రీనిక వివాహం సాయికుమార్ జరిగింది. ఈ వివాహ వేడుకల్లో శంకర్ బాల్యమిత్రులు వేముల శ్రీనివాస్ రెడ్డి, భీమ రవికుమార్, మండ్ల వెంకటస్వామి, ఎం. మోహన్‌కుమార్ యాదవ్, సి.హెచ్. రాజశేఖర్ రెడ్డి, ఎ.ఎం. బాలకృష్ణ, పి.జి. బాలకృష్ణ, గోపి ఫోటో స్టూడియో గోపాల్,సింగోటం రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రమేష్, రామ్ రెడ్డి,ఈశ్వర్ లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 (నమస్తే ఉదయం) గద్వాలలోని ప్రియదర్శిని ప్రభుత్స మహిళ డిగ్రీ కళాశాలలో భారత దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని (జాతీయ ఐక్యత దినోత్సవము) శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పొలిటికల్ సైన్స్ , ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి -కళాశాల అధ్యాపకబృందం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యాపకులు మాట్లాడుతూ... పటేల్ స్వాత్రంత్య సమరయోదులుగా భారతదేశాన్ని ఏవిధంగా ఐక్యంగా ఉంచడానికి కృషి చేసిన ఆయన సేవలను కొనియాడారు, అదేవిధంగా జాతీయ ఐక్యతను శాంతియుతపద్ధతులు, రాజనీతితో " 560 పైగా సంస్థానాలను భారత్ యూనియన్ లో కలుపడం జరిగిందన్నారు. పటేల్ కృషి వల్ల దేశంలో ఐక్యత, సమగ్రత, జాతీయత పెంపొందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అద్యాపకులు, కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.




## సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను సాధిద్దాం: డికె. స్నిగ్ధ రెడ్డి

### ఏక్ భారత్ -ఆత్మ నిర్భర్ భారత్ సాధననే మన లక్ష్యం

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(నమస్తే ఉదయం)పటేల్ సమైక్యత నినాదమే మనకు ఈరోజు స్వేచ్ఛ స్వాతంత్రాన్ని ఇచ్చిందని జిల్లా బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారం జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో లో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ వర్ధంతి సందర్భంగా ఏక్త ర్యాలీ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం శుక్రవారం గద్వాల పట్టణం లోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ డిగ్రీ కాలేజ్ నుండి ప్రారంభమై పాత బస్టాండ్, కృష్ణ వేణి చౌక్,రాజీవ్ మార్గ్, రాజీవ్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ లో విద్యార్థులు,డాక్టర్లు, లాయర్లు, విద్యావంతులు, యువకులు,ప్రజలు పెద్ద పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధ రెడ్డి హాజరై మాట్లాడుతూ...అనాడు ఆపరేషన్ పోలో నిర్వహించకుంటే మనం ఎ పాకిస్థాన్ లో ఉండేటోళ్ళమో అని అభిప్రాయపడ్డారు.1948 సెప్టెంబర్ 13న సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన ఆపరేషన్ పోలో తోనే తెలంగాణ భరత దేశంలో కలిసిందన్నారు.సర్దార్ పటేల్ పోరాటంతోనే తెలంగాణ ఇవాళ భారత దేశంలో ఉందన్నారు.అందరికి 1947 లో స్వతంత్రం వస్తే.. మన తెలంగాణ కు 1948 సెప్టెంబర్ 17 విమోచన కలిగింది అది. కూడా సర్దార్ వల్లభాయ్ పటేల్ పోరాటం, అందుకే ఆ మహనీయున్ని మనమంతా గుర్తుంచుకోవాలి, రుణపడి ఉండాలి..ఒక్క తెలంగాణానే కాదు పటేల్ దేశ సమైఖ్యత పోరాటం తో మొత్తం సంస్థనాలు భారత్ లో కలిసాయి..1875లో అక్టోబర్ 31న జన్మించారు.. దేశ విభజన తర్వాత 565 సంస్థానాలను విలీనం చేశాడు ఇందులో మూడు సంస్థలు విలీనం కాలేదు.. కాశ్మీర్. జునాగడ్. హైదరాబాద్. మూడు సంస్థలు విలీనం కాలేదు. మేము స్వతంత్ర దేశాలుగా ఉంటామని భీష్మించాయి. అప్పుడు పటేల్ సామవేద దండోపాయాలుగా. సైనిక చర్య తీసుకుని . భారతదేశంలో విలీనం చేశాడన్నారు.. ప్రతి విద్యార్థి సర్దార్ పటేల్ జీవిత చరిత్రను తెలుసుకోవాలన్నారు. అప్పుడే ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్రలు అడ్డుకోగల్గుతాము, అ మహనీయుని ఆశయాలు సాధిస్తాం..ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమం జిల్లా సర్దార్ వల్లభాయ్ పటేల్ కన్వీనర్ బండల వెంకట రాములు, కో కన్వీనర్ అనిల్,మాజీ జిల్లా అధ్యక్షులు రాంచంద్రా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే,శ్యామ్ రావ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అక్కల రమాదేవి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, జిల్లా జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సమత కిసాన్ మోర్చా అధ్యక్షులు దరూరు కిష్టన్న,ఓబీసీ మోర్చా అధ్యక్షులు దాస్, మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, శ్రీనివాసులు, బిజెపి నాయకులు పాండు, గాంజ సాయి, దబ్బిలేటి నరసింహ,మోహన్ రెడ్డి,సతీష్, యువకులు తదితరులు ఉన్నారు.




## లైసెన్స్ లేని మందుల విక్రయం

### ఐదేళ్ల జైలు, 1.20 లక్షల జరిమానా.. జిల్లా జడ్జి ఎన్. ప్రేమలత తీర్పు

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(నమస్తే ఉదయం)జోగులాంబ గద్వాల జిల్లా జమ్మిచేడు గ్రామంలో జయరాముడు అనే వ్యక్తి నిర్మలా క్లినిక్ ను నిర్వహిస్తూ లైసెన్స్ లేకుండా మందులు విక్రయించినందుకు జిల్లా న్యాయమూర్తి గౌ ఎన్. ప్రేమలత శుక్రవారం 5 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 1,20,000 జరిమానా విధించారు.తనిఖీలో పట్టుబడ్డ నిందితుడు 2015 ఆగస్టు 6న, హరిత హెూటల్ సమీపంలో డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ తనిఖీ నిర్వహిస్తుండగా జయరాముడు సైకిల్ మోటార్‌పై 35 రకాల మందులు కార్టన్‌లో తీసుకెళ్తూ పట్టుబడ్డాడు. ఇన్ వాయిస్ చూపించమని అడిగినపుడు లైసెన్స్ లేదని అంగీకరించాడు.అప్పటి గద్వాల రూరల్ ఎస్ఐ ఆంజద్ అలీ పంచుల సమక్షంలో పంచనామా చేసి కేసు నమోదు చేశారు.

### న్యాయస్థానం తీర్పు

ఇరుపక్షాల వాదనలు, సాక్ష్యాలను పరిశీలించిన న్యాయస్థానం, ప్రాసిక్యూషన్ వాదనలు నిజమని నిర్ధారించింది. దీని ప్రకారం డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ యాక్ట్ కింద సెక్షన్ 27 ప్రకారం 5 సంవత్సరాల జైలు, 1,00,000 జరిమానా,సెక్షన్ 28 ప్రకారం అదనంగా మరో 6 నెలల జైలు, 20,000 జరిమానా విధించారు.మొత్తం రూ. 1,20,000 జరిమానా విధిస్తూ, జిల్లా జడ్జి ఎన్. ప్రేమలత తుది తీర్పు వెలువరించారు.

### ప్రాసిక్యూషన్ తరపున కృషి

ఈ కేసులో జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ జె. వినోదా చారి ప్రాసిక్యూషన్ తరపున వాదించగా, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ వినయ్ కుమార్, ఎస్ఐ ఆంజాద్ అలీ తగు సాక్ష్యాలు సమర్పించి దోషికి శిక్ష పడేలా కృషి చేశారు.



సర్దార్ పటేల్ చిత్రపటానికి నివాళ్లు అర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## సర్దార్ పటేల్ దేశానికి చేసిన సేవలు ఎనలేనివి

కొత్తకోట, అక్టోబర్ 31(నమస్తే ఉదయం) స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని కొత్తకోట పట్టణ మరియు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని ఘనంగా నిర్వహించారు .కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీచుపల్లి యాదవ్ , జిల్లా కార్యదర్శులు ఎన్ జే బోయస్ , పాపయ్య గారి కృష్ణారెడ్డి , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు ,మాందాపురం లక్ష్మయ్య , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి , జె ఎం మిసేక్ , పి రామ్మోహన్ రెడ్డి , పెంటన్న యాదవ్ , సంద వెంకటేష్ , ముజీబ్ , సాయి రెడ్డి ,సుభాష్ ,రవీందర్ రెడ్డి , రాసాల వెంకటేష్ , వల్గుమన్ శ్యామ్ ,బాలరాజు యాదవ్ , చంద నారాయణ , ఆర్ వెంకటేష్ ,సాయిలు యాదవ్ ,మహేష్ యాదవ్ , భాను ప్రకాష్ , విరాజ్ పల్లి శేఖర్ రెడ్డి, పాలెం మాజీ ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొని పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు భాగంగా రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ సిఎస్ఎన్ రెడ్డి కి సన్మానం



జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(నమస్తే ఉదయం): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు భాగంగా శుక్రవారం జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, జనగామ సబ్ డివిజన్ ఏఎస్పి పండరి చైతన్ నితిన్, జనగామ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ రెడ్డి, ఎస్సై రాజేష్ కుమార్ లు జనగామ జిల్లాలో పోలీస్ ఉద్యోగం చేసి పదవి విరమణ పొందిన పోలీస్ ఆఫీసర్ అయినటువంటి సిఎస్ఎన్ రెడ్డి ని శాలువాతో సత్కరించి మేమంటో అందజేసారు. ఈ సందర్భంగా డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ పోలీస్ గా సిఎస్ఎన్ రెడ్డి డిపార్ట్మెంట్ కి చేసినటువంటి సేవలను గుర్తుచేస్తూ భవిష్యత్ తరాలు వారిలా కష్టపడి పోలీస్ డిపార్ట్మెంట్ కి మంచి పేరును తీసుకుని వచ్చి సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలలో పోలీసులు పాల్గొనాలని సూచించినారు.



ఇందిరా గాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

## భారత దేశ తొలి మహిళా ప్రధానికి ఘన నివాళులు

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31(నమస్తే ఉదయం): జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా శుక్రవారం వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భారత దేశంలో ఎన్నో సంస్కరణలు చేపట్టిన ఘన చరిత్ర స్వర్గీయ ఇందిరా గాంధీ కే దక్కుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గంగం నరసింహరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇంద్రరా, ఫాక్స్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, దిశ కమిటీ సభ్యులు బక్క శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు వంగల కళ్యాణి, వేమల్ల పద్మ, నర్మెట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్తారి శ్రీలత, కిసాన్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మోట్ శ్రీనివాస్, 23వార్డుల అధ్యక్షులు గంగుల మల్లారెడ్డి ,భూష పర్వతాలు, సీనియర్ నాయకులు రాజుగౌడ్, పాము నర్సింహులు, సమ్మయ్య, యాదగిరి, శ్రీనివాస్, భూపాల్ రెడ్డి, ఇస్మాయిల్, సలీం, మహిళా కాంగ్రెస్ నేతలు సక్కుబాయి, ఉమ మహేశ్వరి, మున్నీ బేగం, నవనీత, రజియా, అండాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు, అరవింద్,రమేష్, తదితరులు పాల్గొన్నారు .

# విద్యుత్ సరఫరాలో అంతరాయం

## నేడు హిమాయత్ సాగర్, శివరాంపల్లి, కాటేదాన్, గగన్ పహాడ్, కిస్మత్పూర్‌లలో

రాజేంద్రనగర్/బండ్లగూడ, అక్టోబర్ 31(నమస్తే ఉదయం) హిమాయత్ సాగర్, కాటేదాన్, గగన్ పహాడ్, శివరాంపల్లి , కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ల పరిధిలో శనివారం వివిధ మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ లు తెలిపారు



**హిమాయత్ సాగర్ లో...**

హిమాయత్‌సాగర్ విభాగంలో కొత్త ట్రాన్స్ఫార్మర్ , ఇతర నిర్వహణ పనుల నిర్మాణం కోసం శనివారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 13:00 గంటల వరకు గంధంగూడ సబ్-స్టేషన్ నుండి హైదర్షకోట్ ఫీడర్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ, డైమండ్ వ్యాలీ, ద్రష్ట నగర్, తిరుమల గార్డెన్, రాధ రీఫ్స్ ఫేజ్-%××%, పావని హార్మోనీ విల్లాస్, బచ్పన్ స్కూల్, అడ్మార్ట్ పాఠశాల తదితర ప్రాంతాలు. 11:00 గంటల నుండి. నుండి 14:00 గంటల వరకు గంధంగూడ సబ్-స్టేషన్ నుండి వెలువడే కాళీ మందిర్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన సింధు లోయ, సంజ్ఞ గాంధీ నగర్, భవానీ కాలనీ, బైరాగిగూడ, శివ సాయి నగర్, సుబ్రహ్మణ్య కాలనీ, రంగా రెడ్డి కాలనీ, దత్తాత్రేయ కాలనీ, వాల్మీకోని, గంధంగూడ గృహాలు , గంధంగూడ సబ్-స్టేషన్ నుండి వెలువడే వాంటేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలలో గల వనటేజ్ కాంప్లెక్స్ , ప్రక్కనే ఉన్న విల్లాలు, 14:00 గంటల నుండి. 14:30 గంటల వరకు ,గంధంగూడ సబ్-స్టేషన్ నుండి వెలువడే బాగ్యానగర్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన నర్సా రెడ్డి కాలనీ, పద్మశ్రీ హిల్స్, బాగ్యానగర్ కాలనీ, రాధా నగర్, కెకె-3, రాధానగర్ ఫేజ్-%×%, హీరా కాలనీ, ఇంద్రారెడ్డి కాలనీ, ఇబ్రహీంబాగ్ సబ్-స్టేషన్ ప్రభావిత ప్రాంతాల నుండి వెలువడే పెద్దమంగళారం ఫీడర్ నుండి వెలువడే స్నేహ హిల్స్ ఫీడర్ స్నేహిత హిల్స్ సబ్-స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన స్నేహిత హిల్స్ ఫేజ్-%×%, ఫేజ్-%××%, ఇండియన్ పబ్లిక్ స్కూల్, రాయల్ ఓక్ ఫర్నిచర్, బ్రాడ్వే హోటల్ మొదలైనవి.మధ్యాహ్నం 14:00 గంటల నుండి 17:00 గంటల వరకు33/11 కెవి నుండి ఎమానేటింగ్ 11 కెవి పి%ఓ%టి కాలనీ ఫీడర్ స్నేహిత హిల్స్ ప్రభావిత ప్రాంతాలైన పి%ఓ%టి కాలనీ ,కాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో నవంబరు 1వ తేదీన 11 కేవీ దుర్గానగర్ ఫీడర్ మరమ్మత్తుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కాటేదాన్ విద్యుత్ ఏఈ ప్రవీణ్ తెలిపారు. దాని ప్రకారం దుర్గానగర్, దుర్గాహిల్స్, టీఎన్జీవోస్ కాలనీ, అయ్యప్ప స్వామి టెంపుల్, మైలారదేవుపల్లి కల్లు కాంపౌండ్, శాంతినగర్, గణేశ్నగర్, స్వప్న టాకీస్ ప్రాంతాలలో కరెంటు సరఫరా ఉండదన్నారు.

**సులేమాన్ నగర్ ఫీడర్ పరిధిలో...**

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలోని సులేమాన్ నగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి మూడు గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని శివరాంపల్లి సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ తెలిపారు. మహమూద్నగర్ ప్రాంతంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి ఐదు గంటల వరకు కరెంటు ఉండదన్నారు. దీంతో డైమండ్ సిటీ, సులేమాన్ నగర్, సులేమాన్ బాబా దర్గా, మహమూద్ బాజా దర్గా ప్రాంతాలలో కరెంటు ఉండదన్నారు.

**పద్మశాలిపురం ఫీడర్ పరిధిలో...**

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని పద్మశాలిపురం విద్యుత్ పీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ రవీందర్ తెలిపారు. దీని ప్రకారం మధుబనాకాలనీ, పద్మశాలిపురం, ఆపో్కా కాలనీ, గాయత్రీ స్కూల్, వివేకానంద విగ్రహం పరిసరాలలో కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. ఈ అసౌకర్యానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

**కిస్మత్ పూర్ లో...**

కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మల్లేష్ రాజ్ తెలిపారు. సెక్షన్ పరిధిలోని రాక్ చర్చ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం ఐదున్నర వరకు శ్రీ సాయి కాలనీ, ప్రభుత్వ పాఠశాల, రాఘవేంద్ర కాలనీ, ఫైన్ ఏ ఆర్ ఎస్ కాలనీ, ఎన్నారై టౌన్షిప్, రాధ రియాలిటీ, వివేకానంద కాలనీ, యాదాద్రి కాలనీ, ఓం నగర్ కాలనీ, ఎస్ ఎం ఎంక్లేవ్ 1,2, సిఎల్ విల్లాస్, పూజా విల్లాస్, రాక్ చర్చ్, కృతి విల్లాస్, ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఫీడర్ పరిధిలోని ఆరె మైసమ్మ ప్రధాన రహదారి, ఖాళీగకా నగర్, ఎన్ ఎఫ్ సి కాలనీ, మల్లికార్జున నగర్, ఆదర్శ నగర్ రోడ్ నెంబర్ 1,5, న్యూ కేర్ హాస్పిటల్, గాయత్రీ నగర్, వికాస్ నగర్, ద్వారకా నగర్, యాదవ మిత్ర కాలనీ శిరిడి సాయి బాబా కాలనీ, ప్రశాంత్ కాలనీ, ప్రశాంతినగర్ కమ్యూనిటీ హాల్, భారతీనగర్, డాన్ బెస్కో విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి మూడున్నర వరకు మేచేల్ కాలనీ, వినాయక నగర్, డిడి కాలనీ, కాళీ మందిర్, ఎన్ఎఫ్సీ కాలనీ, ఆదర్శనగర్, ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయ నగర్, అరుణోదయ నగర్, సంధ్యా నగర్, జి ఆర్ నగర్, మాచన్నపల్లి ఎంక్లేవ్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన వివరించారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.



# జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయం

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలం

### బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

కూకట్‌పల్లి,అక్టోబర్ 31 (నమస్తే ఉదయం)జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు ఖాయం అని బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ముస్లిం సోదరుల పుణ్య ప్రార్థనల సందర్భంగా, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ నాయకులు, సిద్దిపేట మునిసిపల్ చైర్మన్ రాజా నర్సు వారి పరిశీకుల బృందం, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభాత్ నగర్ మస్జీద్‌ల వద్ద, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హిందూ, ముస్లిం తేడాలేమీ లేకుండా రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందని, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరాయని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. అలాగే స్థానిక ముస్లిం మతపెద్దలు, ప్రజలు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి సాధించిందని, రాబోయే ఉపఎన్నికలో తిరిగి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతు ఇస్తామని తెలిపారు.

# సర్దార్ వల్లభాయి పటేల్‌కు ఘన నివాళులు



హైదర్ గూడ సర్దార్ వల్లభాయి పటేల్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న బిజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, నారగూడెం మల్లారెడ్డి లు



ట్యాంక్ బండ్ పై సర్దార్ వల్లభాయి పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న బిజేపీ మహిళా మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మేకల వనితా దామోదర్ రెడ్డి



నగరంలో జరిగిన రన్ ఫర్ యూనిటీ లో పాల్గొన్న బిజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మేకల వనిత దామోదర్ రెడ్డి



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలలో పాల్గొన్న బిజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ తో మేకల వనిత దామోదర్ రెడ్డి

బుద్వేల్, అక్టోబరు 31 (నమస్తే ఉదయం) : భారత తొలి హోంశాఖ మంత్రి, హైదరాబాద్ సం స్థానాన్ని భారత దేశంలో విలీనం చేసిన ధీరుడు సర్దార్ వల్లభాయి పటేల్ 150వ జయంతి వేడుకలను శుక్రవారం రాజేంద్రనగర్ హైదర్‌రీడ సర్దార్ వల్లభాయి పటేల్ చౌరస్తాలో బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పటేల్ జయంతి ఉత్సవాల కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి ఆధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, మైలార్ దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాసరెడ్డిలు హాజరైనారు. సర్దార్ పటేల్ సేవలను గుర్తు చేసుకున్నారు. పటేల్ ఆశయాలను యువత ఆధర్మం గా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.కొమురయ్య, పి.మల్లేశ్ యాదవ్, మేకల వనితా దామోదర్ రెడ్డి సులిగె వెంకటేశ్, కాడెం సుదాకర్, షాబాద విజయ్కుమార్, రాచూరి రాజశేఖర్. మోంద్ర నర్సింహ్మా, జయానందరెడ్డి, నల్లింగ్ రమేశ్, గొరిగె రాజు పహిల్వాన్, ఎస్ వాసు, జగన్, ఉమ. సరిత, గాయత్రి, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నగరంలో జరిగిన రన్ ఫర్ యూనిటీ లో పాల్గొన్నారు.



శివరాంపల్లి బీసీ బాలుర వసతి గృహం ముందు నిలచిన వర్షం నీరు

# హాస్టల్ ముందు నిలచిన వర్షం నీటితో ఇబ్బందులు

బుద్వేల్, అక్టోబరు 31 (నమస్తే ఉదయం) : వర్షం పడిందంటే చాలు వారం రోజుల పాటు శివరాంపల్లి లోని బీసీ బాలుర వసతి గృహం ముందు వరద నీరు నిలచి చెరువులా మారుతుం ది. హాస్టల్ లో చదివే విద్యార్థులు స్కూల్ కు వెళ్లాలన్నా, ఇంకేదైన పనిమీద బయటకు రావాలన్నా హాస్టల్ ముందు నిలచిన వర్షం నీటి లో నుంచే నడచుకుంటు వెళ్లాలి. హాస్టల్ ముం దు వర్షం నీరు నిలచి ఉండటంతో దోమలు విపరీతంగా వృద్ధి చెంది విద్యార్థులకు అనారోగ్య సమస్యలు తెచ్చి పెడుతున్నాయి. దుర్వాసన వచ్చి విద్యార్థులు తినడానికి కూడా ఇష్ట పడటం లేదు. వర్షం పడినప్పుడల్లా ఈ సమస్య వారం రోజులు ఉంటుందని విద్యార్థులు వాపోయారు. హాస్టల్ ముందు నీరు నిల్వ కుండ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఘనంగా పటేల్ జయంతి, ఇందిర వర్ధంతులు

శేరిలింగంపల్లి : అక్టోబర్ 31, (నమస్తే ఉదయం)శేరిలింగంపల్లిలోని భవిత విద్యా కేంద్రంలో వల్లభాయ్ పటేల్ జయంతి మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతులను ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వెంకటయ్య ముఖ్య అతిధి విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు తినుబండరాలను పంపిణీ చేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ న్యాయవాదిగా స్వాతంత్ర్య సమరయోధుడిగా, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. భారత రాజ్యాంగ రచనలో ముఖ్యపాత్ర పోషించారని ప్రాథమిక హక్కుల కమిటీకి ఛైర్మెన్ గా వ్యవహరించారని చెప్పారు. మహాత్మాగాంధీ సర్దార్ అని బిరుదుతో సత్కరించారు. స్వాతంత్ర్యానంతరం 500లకు పైగా స్వదేశీ సంస్థానాలు ఇండియన్ యూనియన్ లో విలీనం కావడానికి కీలక పాత్ర పోషించారన్నారు. జనాఘడ్, హైదరాబాదు లాంటి సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో



నివాళులు అర్పిస్తున్న అసోసియేషన్ సభ్యులు.

విలీనం చేసిన ఘనత పటేల్ దేనని పేర్కొన్నారు. భారత ప్రభుత్వంలో ఉప ప్రధానిగా కేంద్ర హోం శాఖ మంత్రిగా దేశానికి విశేషమైన సేవలు అందించిన ఉక్కు మనిషి సర్దార్ అని కోనియాడారు. ఆధునిక అఖిల భారత సర్వీసుల స్థాపకుడిగా పిలుస్తారని పటేల్ చేసిన సేవలకు ప్రభుత్వం భారతరత్న బిరుదుతో సత్కరించడంతో పాటు పటేల్ జన్మదినాన్ని జాతీయ ఐక్యతా దినోత్సవంగా పాటిస్తున్నారని వివరించారు. పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతియైన స్వర్గీయ ఇందిరాగాంధీ అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, కేంద్ర మంత్రిగా ప్రధానమంత్రిగా అలీన దేశాల అధ్యక్షురాలిగా దేశానికి అలీన దేశాలకు విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రాజ భరణాలు రద్దు చేసి బ్యాంకులను జాతీయం చేశారని వివరించారు. దేశం రక్షణరంగంలో పటిష్టత కోసం అణుపరీక్షలు నిర్వహించడాన్ని ప్రోత్సహించారని ఉగ్రవాదాన్ని వేర్పాటు వాదాన్ని కఠినంగా అణచి వేసిన ధీరవనితని అన్నారు. తూర్పు పాకిస్తాన్ నేటి బంగ్లాదేశ్ ఏర్పడటానికి అమె కారకులయ్యారని పేదల సంక్షేమానికి గరీబీ హటావో' నినాదంతో 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టాని చెప్పారు. పేదల సంక్షేమానికి కృషి చేసిన ధీరవనిత అని కొనియాడారు. దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా ఉక్కుమహిళగా పేరుగాంచి ప్రపంచంలోనే ద్వితీయ మహిళా ప్రధానమంత్రిగా ఖ్యాతి గడించారు. ప్రపంచంలోనే శక్తివంతమైన నాయకురాలిగా పేరుగాంచారని తెలిపారు. పటేల్ ఇందిరాల జీవితాలను నేటి యువత ఆదర్శంగా తీసుకొని ధైర్యముగా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలి తెలిపారు. ఈ సందర్భంగా అందరిచేత ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, ప్రేమ్ సింగ్, కృష్ణ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



సాయి కీర్తీ, భాస్కర్ గౌడ్ లను ఆశీర్వదిస్తున్న జర్నలిస్టులు, బంధువులు

# ఘనంగా శేఖర్ గౌడ్ కుమార్తె వివాహ వేడుక

మొయినాబాద్, అక్టోబరు 31 (నమస్తే ఉదయం) : సాక్షి దినపత్రిక సీనియర్ రిపోర్టర్ కె శేఖర్ గౌడ్ రాజేశ్వరీ ల కుమార్తె డాక్టర్ సాయి కీర్తి వివాహము పల్లెర్ల గ్రామ వాస్తవ్యులు చిట్టిమోల కురుమమ్మ , చెన్నయ్య గౌడ్ ల కుమారుడు భాస్కర్ గౌడ్ తో శుక్రవారం మొయినాబాద్ హిమాయత్ నగర్ రోడ్డులోని విజయరాజ్ ఠాకూర్ గార్డెన్స్ లో కన్నుల పండుగగా జరిగింది. ఇరు కుటుంబాల సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు వివాహ వేడుకలో పాల్గొని వధు వరులను ఆశీర్వదించారు. శేఖర్ గౌడ్ సహచర పాత్రికేయులు మేకల దామోదర్ రెడ్డి, అప్పారెడ్డి గూడెం భీమయ్య, బుడిగెల బాబురావు, డి పాపి రెడ్డి, మెక్కొండ ప్రేమ్ రాజ్, వర్కాల చందు, మాసయ్య తదితరు లు వివాహ వేడుకలో పాల్గొన్నారు.



# ఘనంగా విద్యాసాగర్, శరణ్యల వివాహ వేడుక

గుడి మల్కాపూర్, అక్టోబరు 31 (నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ డివిజన్ కార్పొరేటర్ పి అర్చన జయప్రకాష్ ల సోదరులు , దివంగత అమిందల రఘునంద్, సరళ ల కుమారుడు విద్యాసాగర్ వివాహము మిద్దెల భూషణం, యశోద ల కుమార్తె శరణ్య తో శుక్రవారం ఘనంగా జరిగింది. గుడి మల్కాపూర్ సమీపంలోని రతన్ మహల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలో ఇరు కుటుంబాల బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, పాల్గొని వధు వరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలు పాత్రికేయ సోదరులు మేకల దామోదర్ రెడ్డి, అప్పారెడ్డి గూడెం భీమయ్య, బుడిగెల బాబురావు, మెక్కొండ ప్రేమ్ రాజ్, వర్కాల చందు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వేముల శివానీ, సందీప్ వరి కుప్పల నిశ్చితార్థ వేడుక

బుద్వేల్, అక్టోబరు 31(నమస్తే ఉదయం) : రాజేంద్రనగర్ భవానీ కాలనీ వాస్తవ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు వేముల మల్లేష్, రేణుక ల కుమార్తె వేముల శివానీ నిశ్చితార్థం శుక్రవారం వరి కుప్పల శ్రీనివాస్, లలిత ల కుమారుడు సందీప్ వరి కుప్పల తో ఘనంగా జరిగింది. శివరాంపల్లి ఎస్ ఎన్ సీ కన్వెన్షన్ లో జరిగిన నిశ్చితార్థ వేడుక లో ఇరు కుటుంబాల సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. బీ ఆర్ ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తో పాటు వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు



వేముల శివానీ, సందీప్ వరికుప్పల నిశ్చితార్థ వేడుక

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733